ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 21
సంచిక : 128
పేజీలు : 3
మంగళవారం, జనవరి 27, 2026
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



# సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యలు

### -జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**టీ మీడియా ,జనవరి 26,ఖమ్మం**: జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన వేడుకలలో జిల్లా కలెక్టర్ పాల్గొని, పోలీసు గౌరవం వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ తన సందేశం ఇచ్చారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సన్న వడ్లు పండించిన 39 వేల 475 మంది రైతుల ఖాతాలలో 113 కోట్ల 57 లక్షల బోనస్ జమ చేశామని, 19 కోట్ల రూపాయల సబ్సిడీ మంజూరు చేసి ప్రస్తుత సంవత్సరం నూతనంగా మరో 8 వేల 636 ఎకరాలలో ఆయిల్ పామ్ పంట విస్తరించినట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీసు పరేడ్ గ్రౌండ్ కు విచ్చేసిన స్వాతంత్ర్య సమరయోధులను జిల్లా కలెక్టర్ కలిసి ఘనంగా సన్మానించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ రూపొందించిన శకటాలను ప్రదర్శించారు.సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం జిల్లా కలెక్టర్ ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేసి ప్రభుత్వ శాఖలు తెలంగాణ పునరుద్ధనీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, మునిసిపల్ కార్పొరేషన్ ఇందిరా మహిళా శక్తి ఉత్పత్తులు, జిల్లా విద్యా శాఖ, గిరిజన సంక్షేమం, ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలు, గురుకులాలు, మహిళా శిశు సంక్షేమ శాఖ, ఎన్పిడిసిఎల్, డిఆర్డిఏ., వ్యవసాయ, ఉద్యాన వన శాఖలచే ఏర్పాటు చేసిన స్టాల్స్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్ఓ పద్మశ్రీ, లా అండ్ ఆర్డర్ అడిషనల్ డిసిపి ప్రసాద్ రావు, జెడ్పీ సి ఈ ఓ దీక్షా రైనా, ఫ్రీడం ఫైటర్స్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థినీ, విద్యార్థులు, అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# మేడారాన్ని సందర్శించిన న్యూజిలాండ్ ప్రతినిధులు

**టి మీడియా, జనవరి 26 , తాడ్వాయి** : ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో జరుగుతున్న మేడారం జాతరను న్యూజిలాండ్? మావోరి తెగకు చెందిన ప్రతినిధులు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా గద్దల ప్రాంగణంలో వారి హాకా నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది.తెలంగాణ, న్యూజిలాండ్ సాంస్కృతిక మార్పిడి కార్యక్రమంలో భాగంగా పంచాయతీ రాజ్?, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో మావోరి తెగ ప్రతినిధులు మేడారం మహాజాతరను సందర్శించారు. హాకా నృత్య ప్రదర్శన మంత్రి సీతక్క స్వయంగా కళాకారులతో కలిసి నృత్యం చేసి వారిలో ఉత్సాహాన్ని పెంచారు.హాకా నృత్యం అనేది మావోరి తెగలో యుద్ధానికి సిద్ధమయ్యే సమయంలో తమ సైనికుల్లో ఉత్సాహం నింపేందుకు, శత్రువుల్లో భయాన్ని కలిగించే విధంగా చేసే సంప్రదాయ నృత్యంగా ప్రసిద్ధి చెందిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ఆదివాసీ సంస్కృతికి దేశ సరిహద్దులు, భాషలు అడ్డుకావని, ప్రపంచంలోని ఎక్కడైనా ఆదివాసీలు అడవి, ప్రకృతి మీదే ఆధారపడి జీవనం సాగిస్తారని అన్నారు.ఈ సందర్భంగా బంగారం, వన దేవతల ప్రసాదాన్ని అందజేసి మావోరి తెగ ప్రతినిధులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, ఐటీడీఏ పీవో చిత్రా మిశ్రా, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోల్ మోడల్‌గా ఏదులాపురం

### -మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

### -అర్హులైన వా రికి స్థలాలు, ఇళ్లు




**టీ మీడియా ,జనవరి 26,ఖమ్మం రూరల్**:రాబోయే రోజుల్లో ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఒక ఆదర్శవంతమైన (రోల్ మోడల్) మున్సిపాలిటీగా తీర్చుదిద్దడమే తన లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో సుమారు రూ. 2.5 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సి.సి. రోడ్లు, డ్రైనేజీ పనులకు మంత్రి పొంగులేటి శంకుస్థాపనలు చేశారు. ఈ పర్యటనలో భాగంగా మంత్రివర్యులు, కోట నారాయణపురంలో రూ. 22.6 లక్షలతో సి.సి. డ్రైను నిర్మాణానికి, ఎస్సీ, బీసీ కాలనీలో రూ. 72 లక్షల వ్యయంతో అంతర్గత సి.సి. రోడ్లు, డ్రైన్ల పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే గుడిమళ్ళలో రూ. 44.55 లక్షలతో, ఇందిరమ్మ కాలనీ-1లో రూ. 75.85 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న అంతర్గత సి.సి. రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. వీటితో పాటు నంద్యాతండాలో రూ. 26.55 లక్షల వ్యయంతో డ్రైన్లు, జంగాల కాలనీలో రూ. 14.10 లక్షలతో సి.సి. రోడ్లు, డ్రైన్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ, ఏదులాపురం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే పూర్తి బాధ్యతను తాను తీసుకుంటున్నట్లు తెలిపారు. పేదవాని కష్టం తెలిసిన ప్రభుత్వం తమదని, అందుకే అర్హులైన ప్రతి పేదవానికీ ఇళ్లతో పాటు ఇళ్ల స్థలాలు కూడా ఇస్తామని అన్నారు.ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో ఇందిరమ్మ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. గత ప్రభుత్వం రైతు బంధు కింద రూ. 10 వేలు మాత్రమే ఇస్తే, తమ ప్రభుత్వం రైతు భరోసా కింద రూ. 12 వేలు అందిస్తూ రైతులకు అండగా నిలుస్తోందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజల దీవెనలు తమ ప్రభుత్వంపై ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాధ బాబు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ రఘురాం రెడ్డి



**టీ మీడియా ,జనవరి 26,ఖమ్మం:** ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్సలు పొందిన పేద, మధ్యతరగతి ప్రజలను ఆదుకునేందుకు.. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో రాష్ట్ర ప్రభుత్వం 127 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి ( సీఎంఆర్ఎఫ్ ) చెక్కులను మంజూరు చేసింది. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఖమ్మంలోని గట్టయ్య సెంటర్ లో గల తన క్యాంప్ కార్యాలయంలో ఎంపీ రఘురాంరెడ్డి వీటిని పంపిణీ చేశారు. తద్వారా వివిధ మండలాలకు చెందిన వారికి మొత్తం రూ. 35 లక్షల మేరకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ.. పేదల ఆరోగ్యానికి భరోసానిస్తూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం జాప్యానికి తావు లేకుండా సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేస్తోందని తెలిపారు. ఇప్పటికే వేలాది మంది లబ్ధి పొందారని, అర్హులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో...:లి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, కాంగ్రెస్ నాయకులు కమర్తపు మురళి, కొప్పుల చంద్రశేఖర్, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్ పాల్గొన్నారు.

## ఎస్.బీ.ఐ.టీ లో గణతంత్ర వేడుకలు



**టీ మీడియా ,జనవరి 26, ఖమ్మం** :భారత రాజ్యాంగం మనకు హక్కులతో పాటు భాధ్యతను గుర్తు చేస్తాయని ఎస్.బీ.ఐ.టీ కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. సోమవారం స్థానిక కళాశాల ఆవరణలో 77వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండా ను సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి.ధాత్రి ఎగురవేశారు.అనంతరం కృష్ణ మాట్లాడతూ 1947 లో స్వాతంత్ర్యం సాధించినప్పటికి మన పరిపాలన మనం చేసుకునేందుకు 1950వ సంవత్సరంలో రాజ్యాంగాన్ని నిర్మించుకొని అవలంభించుకున్నామని గుర్తుచేసారు. రాజ్యాంగం ద్వారా మన ప్రభుత్వాలను మనం ఎన్నుకునేలా ప్రజలకు అధికారం కలిగించామని తద్వారా సామాన్య ప్రజలకు సైతం విలవైన వోటు హక్కును అందిచామని తెలిపారు.విద్యార్థలకు, అధ్యాపకులకు శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు గుండాల ప్రవీణ్, డాఎంఎ.వి.వి. శివ ప్రసాద్, గంధం శ్రీనివాస్, నాగరాజు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.



## కరెంటు తీగకు రాయి

**బిక్కు బిక్కు మంటున్న ప్రజలు**

**విద్యుత్ శాఖ నిర్లక్ష్యంపై విమర్శలు**

**టీ మీడియా,జనవరి26, సింగరేణి (కారేపల్లి):**ఖమ్మం జిల్లా సింగరేణి గ్రామంలో విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వెలుగుచూసింది. గ్రామంలోని మసీదు వెనుక గల 100 కేవీ ట్రాన్స్?ఫార్మర్ నుంచి గృహ వినియోగానికి వెళ్లే విద్యుత్ తీగలకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన అధికారులు, తాత్కాలిక చర్యలతో సరిపెట్టారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.
విద్యుత్ లైన్‌కు రాయి కట్టి వేలాడదీసిన దృశ్యం స్థానికుల్లో భయాందోళన కలిగిస్తోంది. బలమైన గాలులు వీచినప్పుడు రాయి ఊగి వైర్లు తెగిపడే ప్రమాదం ఉందని, అటుగా వెళ్లే వారిపై రాయి పడే అవకాశం ఉందని గ్రామస్తులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి నిర్లక్ష్య చర్యల వల్ల ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తక్షణమే విద్యుత్ తీగలకు మరమ్మతులు చేపట్టి, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని హెచ్చరిస్తున్నారు.



## ఉపాధి చట్టం సమగ్రంగా అమలు చేయాలి

**ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతాం**

**ప్రతిజ్ఞ చేసిన పాలకవర్గం**


**టీ మీడియా,జనవరి26, సింగరేణి (కారేపల్లి) :** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం సింగరేణి మండలం లోని గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటం ముందు ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. కేంద్రం తీసుకొచ్చిన జి రాంజీ బిల్లు రద్దు చేయాలని, రాజ్యాంగం అమలైన రోజు రాజ్యాంగ విలువలు పరిరక్షిస్తామని, దేశ సమైక్యత సమగ్రతలు కాపాడుతామని పాలకవర్గం ప్రతిజ్ఞ చేసింది. వ్యవసాయ కూలీలకు నష్టదాయకమైన జీరాంజీ బిల్లు రద్దు చేయాలని, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ 2005 చట్టం సమగ్రంగా అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతామని, ప్రజలను చైతన్యం చేస్తూ పోరాడుతామని ప్రతిజ్ఞ చచేశారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల అధ్యక్ష కార్యదర్శులు కేసగాని ఉపేందర్, యనమనగండ్ల రవి, సంఘం నాయకులు షేక్ సైదులు, పాసిని నాగేశ్వరరావు, భూక్య రమేష్, వెంకటేశ్వర్లు, జయసుధ, నిర్మల, నాగమణి, నీలిమ, శ్రీను వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం



**టీ మీడియా,జనవరి26, సింగరేణి (కారేపల్లి)** :కారేపల్లి మండలంలో గణతంత్ర దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ జండాను ఎగరవేశారు. తహసిల్దార్ కార్యాలయం లో తహసిల్దార్ అనంతుల రమేష్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎమ్మార్సీలో ఎంఈఓ దుగ్గిరాల జయరాజ్, పోలీస్ స్టేషన్లో ఎస్సై బైరు గోపి, సొసైటీ కార్యాలయంలో కార్యదర్శి బొల్లు హనుమంతరావు, మోడల్ స్కూల్లో ప్రిన్సిపాల్ ప్రేమ్ కుమార్, జూనియర్ కళాశాల లో ప్రిన్సిపాల్ విజయలక్ష్మి జాతీయ జెండాను ఎగురవేశారు.

# డివైడర్ కు ట్రాక్టర్ ఢీ



**టీ మీడియా ,జనవరి 26 ,భూర్గంపాడు :** సారపాక లో అధిక లోడుతో వెళ్తున్న కర్ర ట్రాక్టర్ డివైడర్?ను ఢీకొట్టింది. ఈ ఘటన సోమవారం స్థానిక బి.పి.ఎల్ పాఠశాల వద్ద చోటుచేసుకుంది. పరిమితికి మించి కర్ర లోడు మోసుకుని వస్తున్న ట్రాక్టర్ డ్రైవర్, ఎదురుగా వస్తున్న కారును తప్పించుకోవాలని ప్రయత్నిస్తూ అదుపు తప్పించి డివైడర్ మధ్యలోకి దూసుకెళ్లాడు. ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు స్వల్ప గాయాలు పాలయ్యాయి, కానీ ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నాడు.స్థానికుల సమాచారం ప్రకారం, సాధారణంగా ట్రాక్టర్ కి 8 నుంచి 9 మెట్రిక్ టన్నులకు పాసింగ్ ఉండగా కర్ర రవాణాలో ఈ ట్రాక్టర్లు 12 నుంచి 20 మెట్రిక్ టన్నుల వరకు లోడు మోస్తూ కర్మాగారానికి తరలిస్తున్నాయి. దీనివల్ల రోడ్లపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ లోడ్ ట్రాక్టర్లు రోడ్లను దెబ్బతీస్తూ, డ్రైవర్ల జీవితాలను పాతాళానికి పంపుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.రోడ్ ట్రాన్స్?పోర్ట్ అధికారులు, పోలీసులు రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ, హెవీ లోడ్ వాహనాలపై దృష్టి పెట్టడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఐటీసీ కర్ర రవాణా కాంట్రాక్టర్లు, అధికారులు చేతులు కలిపి ఈ అధిక లోడులకు అనుమతి ఇస్తున్నారా అనే ప్రశ్న స్థానికులలో ప్రశ్నార్థకంగా మారింది. ఐటీసీ యాజమాన్యం ఈ విషయంపై మౌనాన్ని ఎందుకు వహిస్తోందని కూడా వారు అడుగుతున్నారు.
హెవీ లోడ్ వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, రవాణా నిబంధనలు సమర్థవంతంగా అమలు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ రకమైన ప్రమాదాలు పునరావృతం కాకుండా చూడాలని, రోడ్ సేఫ్టీని ముందుగా పెట్టాలని వారు అధికారుల నుంచి కోరుకుంటున్నారు.




## ఉత్తమ సేవలకు అవార్డులు





**టీ మీడియా,జనవరి26, సింగరేణి (కారేపల్లి):**కారేపల్లి మండలం చెందిన అధికారులు ఉపాధ్యాయులు తమ రంగంలో ఉత్తమ సేవలు అందించినందుకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉన్నతాధికారుల చేతుల మీదుగా ఉత్తమ అవార్డులు అందుకున్నారు. కారేపల్లి పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ గా పనిచేస్తున్న నాగరాజకుమారి, సింగరేణి పంచాయతీ సెక్రెటరీ నెహ్రూ లు కలెక్టర్, సీపీ చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న అజ్మీర శివ నాయక్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ చేతుల మీదుగా అందుకున్నారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సంస్థ కు అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఉత్తమ సింగరేణియన్ అవార్డును భాగ్యనగర్ తండా కు చెందిన గుగులోత్ బావుసింగ్ కు సంస్థ సిఎండి కృష భాస్కర్ చేతుల మీదుగా అందుకున్నారు. పోస్ట్ ఆఫీస్ లో ఉత్తమ సేవను అందించినందుకు గాను మాణిక్యారం డిపిఎం బుసరాజు రామకృష్ణ, బోటి తండా బిపిఎం ఐ సాయి, కారేపల్లి ఏబిపియం రియాజ్ లు పోస్టల్ జిల్లా సూపర్నిటెండెంట్ వీరభద్ర స్వామి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్నారు. ఉత్తమ అవార్డులు అందుకున్న అధికారులు ఉపాధ్యాయులను ఆయా శాఖల ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

## ఆటలతోనే ఆరోగ్యం ఐక్యమత్యం

**తొడితలగూడెం లో క్రికెట్ పోటీలు ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే**

**టీ మీడియా,జనవరి26, సింగరేణి (కారేపల్లి):**ఆటలతో ఆరోగ్యంతో పాటు ఐకమత్యం బలపడుతుందని వైరా మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ అన్నారు. సోమవారం కారేపల్లి మండల పరిధిలోని తోడితలగూడెం సర్పంచ్ బానోత్ ప్రియాంక కుమార్ ఆధ్వర్యంలో నాలుగు మండల స్థాయి క్రికెట్ పోటీలను ఏర్పాటు చేశారు.ఈ పోటీలను మాజీ వైరా ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆటలు ఆడడం ద్వారా ఆరోగ్యంగా ఉండటమే కాకుండా మానసిక శారీరకంగా దృఢంగా ఉంటారన్నారు.గెలుపోటములు సహజమని, క్రీడా స్ఫూర్తి చాటుకోవాటం ముఖ్యమని క్రీడాకారులకు సూచించారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ప్రియాంక కుమార్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అజ్మీర వీరన్న, భూక్యా రాం కిషోర్, వాంకుడోత్ విజయ్, గుగులోతు హరు,రవి, రాహుల్, సుజాత, కళ్యాణ్, సుధాకర్, థామస్ తదితరులు పాల్గొన్నారు.





## ఎపిజిబి మేనేజర్ కు ఉత్తమ అవార్డు ..

**టీ మీడియా,జనవరి26,చింతూరు:**చింతూరు లోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రామావతు. శ్రీనివాసరావు బ్యాంక్ నిర్వహణ లో ఉత్తమ సేవలు అందించినందుకు గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ అవార్డు ప్రకటించింది. ఈ మేరకు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పోలవరం జిల్లా కేంద్రం రంపచోడవరం లోసోమవారం నిర్వహించడం జరిగింది. ఈ వేడుకల్లో జాయింట్ కలెక్టర్, ఐ టీ డి ఎ పి ఓ బచ్చు స్మరణ్ రాజ్ చేతులమీదుగా అందుకున్నారు.ఈ కార్యక్రమంలో ఓ యస్ డి పంకజ్ గనోరే, డీఎఫ్ఓ శివకుమార్ , రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, ఎస్టీ కమిషన్ చైర్మన్ సొల్ల బొజ్జిరెడ్డి, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్, చింతూరు ఏ ఎస్పీ, రంపచోడవరం డీఎస్పీ సాయి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. అవార్డు పొందిన మేనేజర్ శ్రీనివాసరావును బ్యాంకు సిబ్బంది అభినందించి, ప్రశంసించారు.



# చింతూరు ఐటిడిఎ లో గణతంత్ర దినోత్సవం..

**టీ.మీడియా,జనవరి26,చింతూరు:**భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఐటిడిఎ చింతూరు ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించినట్లు ప్రాజెక్ట్ ఆఫీసర్ శుభమ్ నొక్వాల్ తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ అందే విధంగా ఐటిడిఎ చింతూరు నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు కారణంగా నష్టపోతున్న నిర్వాసితులకు వీలైనంత త్వరగా ఆర్ ఆ ఆర్ ప్యాకేజీ, ఆర్ ఆ ఆర్ కాలనీల నిర్మాణం, భూ నష్ట పరిహారం, అలాగే గిరిజనులకు భూమికి భూమి వంటి ప్రయోజనాలు అందించే విధంగా అవసరమైన చర్యలు చేపడతామని ఈ సందర్భంగా తెలిపారు.గిరిజనుల విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాలు, మౌలిక వసతుల అభివృద్ధి దిశగా ఐటిడిఎ చింతూరు నిరంతరం కృషి చేస్తోందని పేర్కొంటూ, ఈ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో రామ తులసి , ఐటిడిఎ డి ఈ మురళి డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ పుల్లయ్య , జీసిసి మేనేజర్ సుబ్రమణ్యం ;యస్ ఐ రమేష్ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.



## పోలంపల్లిలో రక్తదాన శిబిరం

### -పాల్గొన్నసర్పంచ్ హేమలత

**టీ మీడియా,జనవరి26, సింగరేణి (కారేపల్లి):**సింగరేణి మండలం పోలంపల్లి లో సోమవారం సర్పంచ్ ధారావత్ హేమలత బాలాజీ ఆధ్వర్యంలో ఆశ్రయ స్వచ్ఛంద సంస్థ మెగా రక్తదాన శిబిరం ను నిర్వహించింది. యూపీఎస్ పోలంపల్లి నిర్వహించిన రక్తదాన శిబిరంలో సర్పంచ్ ధారావత్ హేమలత, అమే భర్త బాలాజీ లు స్వయంగా రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. తల సేమియా వ్యాధిగ్రస్తులకు రక్తదానం చేయాలని ఉద్దేశంతో పోలంపల్లి యువత, సర్పంచ్ ధారావత్ హేమలత ఉమ్మడిగా నిర్ణయించుకొని గణతంత్ర దినోత్సవంన మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించినారు. సర్పంచ్ హేమలత మాట్లాడుతూ తల సేమియా వ్యాధిగ్రస్తులకు నిత్యము రక్తం ఎంతో అవసరం వారి జీవన ప్రమాణాలు పెంచడానికి యువత ముందుకు రావడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుగులోతు సర్వన్, మాజీ సర్పంచ్ ధారావత్ బద్రు నాయక్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కళ్యాణ్, నవీన్, గ్రామ పెద్దలు భూక్య బద్రు, వినాయక్, మునీరామ్, లక్ష్మణ్, సూరపాక స్వామి, వర్స మోహన్, ఈసం సునీత, అలెం ప్రభాకర్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గణతంత్రం దినోత్సవ వేడుకలు

## జెండా ఆవిష్కరణ చేసిన రాజశేఖర్

**టీ మీడియా, జనవరి 26, భూర్గంపాడు :** శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల లో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి, ఈ కార్యక్రమానికి విచ్చేసిన పాఠశాల అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్ జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం అనగా భారత రాజ్యాంగం నిర్మించుకున్న రోజు అని, ఈ రాజ్యాంగాన్ని రచించడానికి రెండు సంవత్సరాల పదకొండు నెలల పదునేనిమిది రోజులు పట్టిందని, 299 మంది సభ్యుల తో రూపొందించగా 284 మంది సభ్యులు సంతాకాలు చేసారని, అమలులోకి వచ్చింది మాత్రం 1950 జనవరి 26 న అని, రాజ్యాంగం వలన మన చట్టాలను, హక్కుల ను మనం సాదించుకున్నాము అని, ముసాయిదా కమిటీ చైర్మన్ గా డాక్టర్ బాబా సాహెబ్? అంబేడ్కర్ గారు వ్యవహరించారు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రబంధ కార్యకారిణి సభ్యులు వై వెంకటేశ్వర్లు, కార్యదర్శి పొదిల పుల్లయ్య, సహకార దర్శి ఓరుగంటి సురేష్ కుమార్, జిల్లా ప్రచారక్ వెంకటేశ్వర్లు, గురుకుల పాఠశాల లెక్చరర్ ప్రవీణ్, ఆవాస ప్రముఖులు రాంబాబు, ఆచార్య బృందం విద్యార్థి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### త్రివేణి పాఠశాల లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**టీ మీడియా, జనవరి 26 ,భద్రాచలం పట్టణం :** భద్రాచలం జీవన హాస్పటల్ ప్రముఖ గైనకాలజిస్ట్ డా. స్పందన గారిని ముఖ్యఅతిథిగా ఆహ్వానించి జెండా వందన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్పందన గారు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు పాఠశాల అధ్యాపక బృందానికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మేడమ్ ప్రసంగిస్తూ గణతంత్ర దినోత్సవం యొక్క విశిష్టతను తెలియజేస్తూ భారత రాజ్యాంగాని అమలులో తీసుకురావడానికి కృషిచేసిన నాయకులను, వారి యొక్క సేవలను కొనియాడారు. రాజ్యాంగం కోసం వారు చేసిన సేవలను గణతంత్ర దినోత్సవం, స్వాతంత్ర దినోత్సవానికి మధ్య ఉన్న తేడాని ఎంతో చక్కగా విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు.ఈ సందర్భంగా భవిష్యత్తులో విద్యార్థిని, విద్యార్థులు అందరూ భారత దేశ మంచి పౌరులుగా ఎదగాలని దిశా నిర్దేశం చేశారు. అదేవిధంగా పాఠశాల ప్రిన్సిపాల్ నిరుపమ గారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు తల్లిదండ్రులకు, పాఠశాల సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో అకాడమిక్ ఇన్చార్జి నరేష్, క్యాంపస్ ఇంచార్జ్ సందీప్, సురేష్, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.

## ఒంటరిగా సిపిఐ బరిలోకి

### మొహమ్మద్ మౌలానా



**టి మీడియా, జనవరి 26 ,ఖమ్మం రూరల్ :** ఎదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల్లో సిపిఐ పార్టీ ఒంటరిగానే బరిలోకి దిగుతున్నట్లు, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా అన్నారు. సోమవారం ఈ మేరకు ఎదులాపురం మున్సిపాలిటీలోని ముత్తగూడెంలో సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జరగబోవు ఎన్నికల్లో సిపిఐ 15 వార్డుల్లో పోటీ చేయనుందన్నారు. కావున సిపిఐ శ్రేణులు సమయత్వం కావాలని పిలుపునిచ్చారు. గెలుపు అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఆయా వార్డుల్లో సిపిఐ జెండా ఎగరేసేందుకు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. అనంతరం విజయ అవకాశాల్లో తీసుకోవలసిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు . ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పుచ్చకాయల కమలాకర్, మెడకంటి పెద్ద వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఉన్నం రంగారావు, చెరుకుపల్లి భాస్కర్ వెంపటి సురేందర్ పగిళ్ల వీరభద్రం సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, సిపిఐ మున్సిపాలిటీ వార్డుల కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.




## ఆటలతోనే ఆరోగ్యం ఐక్యమత్యం

### తొడితలగూడెం లో క్రికెట్ పోటీలు ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే

**టీ మీడియా,జనవరి26, సింగరేణి (కారేపల్లి):**ఆటలతో ఆరోగ్యంతో పాటు ఐకమత్యం బలపడుతుందని వైరా మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ అన్నారు. సోమవారం కారేపల్లి మండల పరిధిలోని తోడితలగూడెం సర్పంచ్ బానోత్ ప్రియాంక కుమార్ ఆధ్వర్యంలో నాలుగు మండల స్థాయి క్రికెట్ పోటీలను ఏర్పాటు చేశారు.ఈ పోటీలను మాజీ వైరా ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆటలు ఆడడం ద్వారా ఆరోగ్యంగా ఉండటమే కాకుండా మానసిక శారీరకంగా దృఢంగా ఉంటారన్నారు.గెలుపోటములు సహజమని, క్రీడా స్ఫూర్తి చాటుకోవాటం ముఖ్యమని క్రీడాకారులకు సూచించారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ప్రియాంక కుమార్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అజ్మీర వీరన్న, భూక్యా రాం కిషోర్, వాంకుడోత్ విజయ్, గుగులోతు హరు,రవి, రాహుల్, సుజాత, కళ్యాణ్, సుధాకర్, థామస్ తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ ఉద్యోగి పోతగాని రమణ కుమార్



**టీ మీడియా, జనవరి 26, ఖమ్మం :** గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా తెలంగాణ పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సంస్థ లిమిటెడ్ హైదరాబాద్ అవార్డు ప్రదానం తెలంగాణ డెయిరీ చైర్మన్ గుత్తా అమిత్ కుమార్ రెడ్డి, డెయిరీ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి ఐఏఎస్ చేతి మీదుగా అందజేశారు. అందులోబాగాంగా ఖమ్మం జిల్లా నుండి కంప్యూటర్ ఆపరేటర్ పోతగాని రమణ కుమార్ హైదరాబాద్ మెగా డెయిరీలో అవార్డును అందుకున్నారు.

## పురస్కారాలు పొందిన సిఐఎస్ఐ



**టీ.మీడియా,జనవరి26,చింతూరు:** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా కొత్తగా ఏర్పడిన పోలవరం జిల్లా కేంద్రం ( రంపచోడవరం)లో సోమవారం జాయింట్ కలెక్టర్,ఐటీడీఏ పీవో అయిన బచ్చు స్మరణ్ రాజ్ చేతుల మీదుగా ఉత్తమ సేవలందించినందుకు గాను చింతూరు సిఐ గోపాలకృష్ణ, ఎస్సై రమేష్ కుపురస్కారాలు, ప్రశంసా పత్రాలు జాయింట్ కలెక్టర్ అందించారు. పురస్కారాలు పొందిన సి.ఐ.ఎస్ఐలను ఎ ఎస్పి బొడ్డు హేమంత్ కుమార్, పోలీస్ సిబ్బంది ప్రశంసించారు.




## సెయింట్ థెరీసాలో వివిధ రకాల వస్త్రధారణ

**టీ మీడియా ,జనవరి 26, భూర్గంపాడు :** సారపాక లోని సెయింట్ థెరీసా పాఠశాలలో గణతంత్ర దినోత్సవం వేడుకలలో భాగంగా సుమారు 20 మందికి పైగా చిన్నారులతో మన దేశంలో ఉన్నటువంటి వివిధ రకాల సాంప్రదాయాలు ఉట్టి పడేలాగా చిన్నారులచే వస్త్రధారణ చేయించి, మన దేశ సంప్రదాయాల గురించి తెలియజేసిన పాఠశాల యాజమాన్యం, భరతమాత వేషధారణ లో విద్యార్థిని సాయి వైష్ణవి గణతంత్ర దినోత్సవ వేడుకలలో హైలైట్ గా నిలిచింది, పిల్లలకు గణతంత్ర దినోత్సవ విశిష్టత ను తెలియజేసి, భవిష్యత్తు లో ఎవరితో ఏలా ఉండాలి అని, వేసే ప్రతి అడుగు ఆచి తూచి వెయ్యాలని బ్రదర్ అనిల్ బాబు, శ్రావ్య, అవినాష్ తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## రామాలయంలో బాలనటుడు

**టీ మీడియా ,జనవరి 26, భద్రాచలం** : భద్రాచలం రామాలయం లో బాలనటుడు బాల ఆదిత్య ప్రముఖ హీరోలతో నటించి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుని, ప్రస్తుతం సినీ టీవీ నటుడు గా పేరు పొందుతున్న ప్రముఖ హీరో బాలాదిత్య, ఈరోజు ఉదయం శ్రీ సీతారామచంద్ర స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శ్రీ లక్ష్మీ తాయారు అమ్మవారి ఆలయం లో వేద పండితుల చేత వేద ఆశీర్వచనం అందించి స్వామివారి లడ్డు ప్రసాదాన్ని అందచేశారు, హీరో బాలాదిత్య ను చూసి ఆలయ ఆర్చకులు, భక్తులు, అభిమానులు ఆయనతో కలిసి కాసేపు ముచ్చటించారు. ఆయన అందరితో కలిసి ఫొటోలు దిగి, కుటుంబ సభ్యులతో కలిసి రామయ్య దర్శనం చేసుకున్నారు. బాలనటుడిగానే కాకుండా టీవీ సినీ హీరో గాను, ఫేమస్ అయిన బిగ్ బాస్ షో లో కూడా బాలాదిత్య పాల్గొన్నారు.

## ఎంజిఎస్ఆర్ ఈజిఎస్ ను కొనసాగించాలి..

### -విబి-గ్రామ్ చట్టం రద్దు చేయాలని కాంగ్రెస్ డిమాండ్



**టీ మీడియా ,జనవరి 26 ,భూర్గంపాడు :** బూర్గంపాడు మండలం సారపాక గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఇంగువ రమేష్ సార్పంచ్ శ్రీ శివరాం కిషోర్ నాయక్?కు ఒక విన్నపం సమర్పించారు. ఈ విన్నపంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విక్కసిట్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ అండ్ అజ్విక మిషన్ (గ్రామీణ) విబి – గ్రాం అనే కొత్త చట్టాన్ని రద్దు చేయాలని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (యంజియన్ఆర్ ఈజియస్)ను యథావిధిగా కొనసాగించాలని కోరారు. ఇంగువ రమేష్ తన విన్నపంలో కేంద్ర ప్రభుత్వం గ్రామీణ పేదల జీవనాధారంగా ఉన్న పథకాన్ని నిర్వర్తించే కుట్ర చేస్తోందని, ఎటువంటి చర్చ లేకుండా ఈ కొత్త చట్టాన్ని ఏకపక్షంగా ఆమోదించిందని విమర్శించారు. ఈ చట్టం వల్ల కలిగే నష్టాలను పేర్కొంటూ, కేంద్ర నిధుల వాటాను 90 శాతం నుంచి 60 శాతానికి తగ్గించి రాష్ట్రాలపై భారం మోపుతోందని, పథకం నుంచి మహాత్మా గాంధీ పేరు తొలగించడం జరిగిందని చెప్పారు. మరోవైపు, డిజిటల్ నిబంధనలు, రెండుసార్లు ఫోటోలు తీయడం వంటి సాంకేతిక ఇబ్బందులతో కూలీలను ఇబ్బంది పెడుతోందని, వ్యవసాయ పనులు దొరకని సమయంలో ఆసరాగా ఉండే ఈ పథకాన్ని కార్పొరేట్ శక్తులు ఉపయోగించుకునేలా కేంద్రం నీరుగాడుస్తోందని ఆరోపించారు. కాబట్టి, గ్రామ ప్రజలు, వ్యవసాయ కార్మికుల హక్కులను కాపాడటానికి పాత ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని, కొత్త చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ గ్రామ పంచాయతీ ద్వారా గ్రామ సభలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని సర్పంచ్ ను సాధారణంగా కోరారు.